షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 269 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 13 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 269 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 13 August 2024 PAGES : 8 PRICE : 5/-

డోలీ మోతలు కనిపించకూడదు

- ప్రభుత్వ ఆసుపత్రులను దేశంలోనే నంబర్ వన్ గా తీర్చి దిద్దాలి
- టెలి మెడిసిన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు
- కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీ సేకరించాలి
- వైద్యఆరోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి

వైద్య ఆరోగ్య శాఖలో 2014-19 మధ్య అమలు చేసిన ఉత్తమ విధానాలను మళ్లీ ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించిందని, తద్వారా ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని సీఎం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మళ్లీ నమ్మకం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. సమీక్షలో

- మిగతా3లో

ధాన్యం డబ్బులు రూ.674 కోట్లు రైతు ఖాతాల్లో జమ

- వచ్చే ఖరీఫ్ నుంచి 48 గంటల్లోనే నగదు జమ
- వైఎస్సార్‌సీపీ హయాంలో రూ. 12 లక్షల కోట్లు అప్పు
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు

వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరులో సోమవారం రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ అరాచకంతో రాష్ట్రం ఆర్థికంగా చాలా వెనుకబడిందన్నారు. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులకు రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలు ఉంచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని విడుదల చేయాలని.. ఆమేరకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. కష్టకాలంలో ఉన్నా గత నెలలో రూ.వెయ్యి కోట్లు విడుదల చేశామని.. ఇప్పుడు మిగిలిన రూ.674 కోట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో

- మిగతా3లో

ఈ ఘటన భయానకమైనది

- సీఎం మమతా బెనర్జీకి ప్రియాంక గాంధీ విజ్ఞప్తి
- ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం
- పని ప్రదేశంలో మహిళల భద్రత అనేది ఒక పెద్ద సమస్యగా మారింది
- దీనికి తీవ్రమైన కృషి చేయాల్సిన అవసరం ఉంది

1.3 లక్షల మంది టెకీలపై వేటు!

- ఈ ఏడాది ఇప్పటి వరకు ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య ఇది
- ఐటీ రంగంలో ఆగని తొలగింపులు
- గత కొన్నాళ్లుగా కొనసాగుతున్న ఈ లేఆఫ్‌ల ట్రెండ్ ఇప్పట్లో నెమ్మదించేలా కనిపించడం లేదు.
- ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 397 కంపెనీల్లో 1,30,482 మంది ఉద్యోగాలు పోయాయి
- మరోవైపు పలు కంపెనీలు ఉద్యోగాల కోత బాటలో నడుస్తున్నాయి.

వైసీపీ అభ్యర్థిగా బొత్స నామినేషన్

విశాఖపట్నం

స్థానిక సంస్థల కోటాలో ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మూడు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సోమవారం ఆయన రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌కు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలం లేదని తెలిసి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని నిలబెడితే దుశ్చర్య అవుతుందని వ్యాఖ్యానించారు. మొత్తం 838 ఓట్లలో వైసీపీకి 530 ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి అరకు ఎంపీ తనూజరాణి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మాజీ మంత్రులు బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్, కురసాల కన్నబాబు, మాజీ ఎంపీ బొత్స ఝూన్సీ తదితరులు హాజరయ్యారు. పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి కలెక్టరేట్ ప్రధాన ద్వారం వరకు వచ్చి నాయకులను కలిసి వెళ్లిపోయారు. స్వతంత్ర

- మిగతా3లో

నెలరోజుల్లో కృష్ణమ్మ హారతి పున:ప్రారంభం

దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

అమరావతి

గోదావరి-కృష్ణా సంగమ ప్రాంతమైన పవిత్ర సంఘమం(ఇబ్రహీంపట్నం) ఫెర్రీ వద్ద నెలరోజుల్లోగా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పున:ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో కృష్ణమ్మ హారతి కార్యక్రమం పున:ప్రారంభానికి సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం(జిఓఎం)సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గతంలో సియం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతిని ఒక పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంగా

- మిగతా3లో

గ్రామ స్వరాజ్యం దిశగా తొలి అడుగు

- రాష్ట్రంలో ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన పంచాయతీలకు సాధికారత కల్పించేందుకు ఇది కీలక అడుగు
- నేను పంచాయతీరాజ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చే దిశగా తొలి అడుగు'
- బంగ్లాదేశ్‌లో శాంతిని పునరుద్ధరించాలి
- అక్కడి హిందువులకు భద్రత, స్థిరత్వం అవసరం
- ఆ వీడియోలు హృదయ విదారకం: పవన్ కల్యాణ్

అమరావతి

బంగ్లాదేశ్‌లో హింసకు సంబంధించి ఇటీవల విడుదలైన వీడియోలు, చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయని, తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో సంఘటనపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పట్టపగలు నరికి చంపడం దారుణమన్నారు. హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం, మైనార్టీలను చంపడం పట్ల తీవ్రంగా కలత చెందానని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ మానవ హక్కుల కమిషన్, బంగ్లాదేశ్ హైకమిషనర్ తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టి ఆ దేశంలో శాంతిని పునరుద్ధరించాలని కోరారు. బంగ్లాదేశ్‌లోని మైనార్టీలు, హిందువులందరికీ భద్రత, స్థిరత్వం కోసం తాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ స్వరాజ్యం దిశగా తొలి అడుగు

'34 ఏళ్ల తర్వాత మైనర్, మేజర్ పంచాయతీలకు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర వేడుకల బడ్జెట్‌ను రూ.100, రూ.250 నుంచి

- మిగతా3లో

విదేశీ విద్య సాయం అందించండి

'ప్రజాదర్బార్'లో మంత్రి లోకేశ్‌కు విన్నపం

సమస్యలు చెప్పుకునేందుకు తరలివచ్చిన ప్రజలు

మంగళగిరి

విదేశీ విద్య పథకం కింద కెనడాలో చదువుతున్న తమ కుమారుడికి ఆర్థికసాయం మంజూరు చేయాలని ఏలూరు జిల్లా బాపిరాజుగూడెంకు చెందిన బి.శ్రీనివాసరావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలోని నివాసంలో 24వ రోజు "ప్రజా దర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. లోకేశ్‌కు ప్రజలు విన్నవించుకున్న సమస్యలు ఇలా..గత వైసీపీ ప్రభుత్వ హయాంలో

- మిగతా3లో

డోలీ మోతలు కనిపించకూడదు..

-**మొదటిపేజీ తరువాయి**

చంద్రబాబు మాట్లాడుతూ...."ప్రభుత్వం తరపున యాప్ రూపొందించి హెల్త్ కార్డు ద్వారా ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి సంబంధించిన వివరాలు పొందుపరచాలి. ఆసుపత్రి రోగికి అందించే వైద్య సేవలు, ఎక్విప్ మెంట్, ఇచ్చే మెడిసిన్ వివరాలు కూడా ఉండాలి. ఇలా చేయడం వల్ల ఆసుపత్రి పనితీరు ఎలా ఉందో తెలుస్తుంది. రాష్ట్రంలో కిడ్నీ బాధితులు ఎంత మంది ఉన్నారో మండలాల వారీగా వివరాలు సేకరించాలి. కిడ్నీ సమస్య కారణాలపై అధ్యయనం చేయాలి. కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న నీటి సదుపాయంపైనా లోతైన అధ్యయనం చేయాలి. గతంలో ఉద్దానంలో పూర్తిస్థాయిలో రీసెర్చ్ చేయడం వల్లే పూర్తిస్థాయిలో సమస్యను గుర్తించగలిగాం. ఉద్దానంలాగే ఇప్పుడు మరికొన్ని ప్రాంతాల్లో కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయి. పేదలకు అందుబాటులో ఉండేలా సిటీ స్కాన్ సర్వీసెస్ ను ముందుగా అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయాలి. ప్రి ల్యాబ్ టెస్ట్ ల అనంతరం పేషెంట్లకు సరైన విధానంలో మెడిసిన్ ఇవ్వగలిగితే 50 శాతం కంట్రోల్ చేయొచ్చు. రోగులకు డైట్ ప్లాన్, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించగలిగితే వ్యాధుల నుండి కాపాడవచ్చు. రాష్ట్రంలో టీబీ రోగులు ఎంతమంది ఉన్నారో సమగ్ర అధ్యయనం చేసి వారికి కంటిన్యూగా మెడిసిన్ అందించాలి. ఆసుపత్రులలో ప్రసవం తర్వాత శిశువుల మిస్సింగ్ కేసులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...మిస్సింగ్ కేసులు వస్తే అధికారులపై చర్యలు తప్పవు. ఎన్టీఆర్ బేబీ కిట్స్ ను మళ్లీ తల్లులకు అందించాలి. బేబీలకు అవసరమైన సామాగ్రిని కిట్స్ ద్వారా అందించాలి. ప్రతి స్కూలులో పిల్లలకు కంటి పరీక్షలు చేసిన తర్వాత ఏం యాక్షన్ తీసుకున్నారో రిపోర్టు చేయాలి. టెలీ మెడిసిన్ కు గతంలో వరల్డ్ బ్యాంకు నుండి రూ.2,300 కోట్లు నిధులు తీసుకొచ్చాం. కార్పొరేట్ లెవల్లో సేవలు అందించాలని నిర్ణయించాం. గ్రామాల్లో ఉండేవారికి టెలీ మెడిసిన్ ద్వారా మంచి డాక్టర్లతో అందించాలని నిర్ణయించాం. కానీ దాన్ని గత ప్రభుత్వం సరిగా అమలు చేయలేదు. టెలీ మెడిసిన్ పై ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలి. అంగవైకల్యంతో బాధపడేవారికి వివిధ రూపాల్లో పెన్షన్ అందిస్తున్నాం. సదరం ఫేక్ సర్టిఫికేట్ల జారీపై చర్యలు తీసుకోవాలి. ఈ అంశంపై పూర్తిస్థాయిలో సమాచారం కోసం పంచాయతీ రాజ్ శాఖతో కలిసి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలి' అని సీఎం అన్నారు.

డోలీ మోతలు కనిపించకూడదు

'ఫీడర్ అంబులెన్స్ కు సాధారణ అంబులెన్స్ కు కనెక్టివిటీ పెంచాలి. డోలీతో ఇంకా మోసుకొస్తున్న సందర్భాలు కనబడుతున్నాయి. డోలీ మోతలు మళ్లీ రిపీట్ అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం. ఫీడర్ అంబులెన్స్ లు వెళ్లగలిగినప్పటికీ సాధ్యంకాదని నిర్లక్ష్యం వహిస్తే నేరుగా నేనే ఆ ప్రాంతాన్ని సందర్శిస్తా. 104 అంబులెన్సుల పట్ల ప్రజల్లో సంతృప్తి ఉందా లేదా అన్నది ముఖ్యం. ఏదో వెళ్లి కొన్ని టెస్టులు చేసి వచ్చి మొత్తం పరిష్కరించామని చెప్పడం సరికాదు... ప్రజల సంతృప్తిపై ఆరా తీయాలి. ఆసుపత్రుల్లో చనిపోయిన వారి దేహాలను ఇంటికి చేర్చాలన్న ఉద్దేశంతో గతంలో మహాప్రస్థానం అంబులెన్స్ లను తీసుకొచ్చాం...వాటిని కూడా మరుగున పెట్టారు. అవసరాన్ని బట్టి అంబులెన్స్ ల వినియోగాన్ని పెంచాలి. ఆసుపత్రుల్లో రోగులకు అందించే బెడ్ షీట్లు కూడా నాణ్యత, శుభ్రంతో ఉండాలి. ప్రజల్లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వ్యాధిపై అవగాహన తీసుకురాగలిగితే మరణాలను తగ్గించవచ్చు. రాష్ట్రంలో జోన్ల వారీగా సర్వీస్ ప్రొవైడర్ మానిటర్ ఏర్పాటు చేసి ఆసుపత్రుల్లో చేసే శానిటేషన్ ను అబ్జర్వేషన్ చేయాలి. మెడ్ టెక్ జోన్ పట్ల గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. యేడాదికి రూ.10 వేల కోట్ల టర్నోవర్ మెడ్ టెక్ జోన్ ద్వారా జరుగుతోంది. తక్కువ ఖర్చుతో అన్ని రకాల మెడికల్ ఎక్విప్ మెంట్ ను అందిస్తోంది. అయినా దీన్ని గత ప్రభుత్వం వినియోగించుకోలేదు. నియోజకవర్గం స్థాయిలో పీపీపీ విధానంలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం...వారికి ప్రభుత్వమే స్థలం అందిస్తుంది. ప్రభుత్వ, పీపీపీ ఆసుపత్రలను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తాం. దేశంలోనే ఏపీ ఆసుపత్రుల పనితీరు బెస్ట్ గా ఉండాలి." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

విదేశీ విద్యా సాయం అందించండి

-**మొదటిపేజీ తరువాయి**

విశాఖ జిల్లాలో జరిగిన భూఅక్రమాలపై విచారణ చేసి సామాన్యులమైన తమకు న్యాయం చేయాలని విశాఖ జిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లికి చెందిన కే.అప్పారావు, కే.శ్రీను, కే.అప్పలరాజు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన భూములను గత ప్రభుత్వ అండతో వైసీపీ నేతలు కబ్జా చేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపించి కబ్జాదారులను తరిమికొట్టాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎమ్ఎస్ఎమ్ఈ ఆటో పార్క్ ఏర్పాటుచేయాలని మోటార్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. మంచానికే పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన పిల్లి శివమ్మ విజ్ఞప్తి చేశారు. భర్త లేని తాను ముగ్గురు పిల్లలతో 26 ఏళ్లుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని, ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చింతలచెర్వు మరియమ్మ కోరారు. విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన ఎన్.కేశవరావు విజ్ఞప్తి చేశారు. హత్యకు గురైన తన సోదరుడి డెత్ సర్టిఫికెట్ మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాదరావు కోరారు. ఎంసీయే చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన జే.మానస విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

అన్ని అర్హతలు ఉన్న తనకు గత ప్రభుత్వం హోంగార్డు ఉద్యోగం కల్పిస్తామని ఆశ చూపి వంచించిందని, తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా సూరంపాలెంకు చెందిన నల్లల మణికంఠ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెంకు చెందిన నల్లల త్రిమూర్తులు అనే రైతు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఈ ఏడాది ఏప్రిల్ లో సేంద్రియ పద్ధతిలో సాగుచేసి, 150 బస్తాలకు పైగా ఉండే తన ధాన్యపు కుప్ప దగ్ధమై అపారనష్టం సంభవించిందని కన్నీటి పర్యంతమయ్యారు. నష్టపరిహారం కోసం గత ప్రభుత్వ హయాంలో అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. తన విజ్ఞప్తిని పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. తిరుపతి జిల్లా గూడురు మండలం రెడ్డిగుంటలో తాను కొనుగోలు చేసిన 1.61 ఎకరాలకు పాస్ బుక్, పట్టా ఇప్పించాలని మెండా రామచంద్రయ్య విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన తమను 2021 సెప్టెంబర్ లో ఉద్యోగాల నుంచి తొలగించారని, తగిన న్యాయం చేయాలని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసిన సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తన భర్తకు మెరుగైన వైద్యం అందేలా సాయం చేయాలని విజయవాడ పోరంకి గ్రామానికి చెందిన షేక్ ఆయేషా మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ అండతో ఇంటి స్థలాన్ని కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్న వైసీపీ నేత నాదెండ్ల చంద్రమౌళిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన పెరుమాళ్ల మోహన్ రావు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. నాదెండ్ల చంద్రమౌళి, అతడి తండ్రి నాదెండ్ల సుబ్రహ్మణ్యం రాష్ట్రవ్యాప్తంగా వందలాది ఎకరాల అసైన్డ్, దేవాలయ భూములు కూడా కాజేశారని ఫిర్యాదు చేశారు. ఇరువురి భూఅక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత ఐదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఒంగోలుకు చెందిన బి.వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు

నెలరోజుల్లో కృష్ణమ్మ హారతి పున:ప్రారంభం

-**మొదటిపేజీ తరువాయి**

నిత్యం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.అయితే గత ఐదేళ్ళ కాలంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మరలా కృష్ణమ్మహారతిని నెల రోజుల్లోగా పున:ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కావున కృష్ణమ్మ హారతి నిర్వహాణకు గాను పవిత్ర సంఘమం-ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన రహదార్లు,విద్యుత్,బస్సు రవాణా,పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో పునరుద్దరించేందుకు సంబంధిత శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా ఎన్టిఆర్ జిల్లా య ్ ం ం ్ర త ా ం ం ్ ం , జలవనరులు,సిఆర్డిఏ,దేవాదాయశాఖ,దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం,పోలీస్, ట్రాన్సుకో,మున్సిపల్ తదితర శాఖల అధికారులు వారి స్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించుకుని తగు చర్యలు చేపట్టాలన్ని మంత్రి ఆదేశించారు.

రానున్న రోజుల్లో పవిత్ర సంఘం వద్ద కేవలం కృష్ణమ్మ హరతికే పరిమితం కాకుండా ఆప్రాంతాన్ని ఒక పవిత్ర ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆదిశగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలి సమావేశం జరిగిందని అధికారుల స్థాయిలోను,జిల్లా యంత్రాంగం స్థాయిలోను సంబంధింత శాఖల అధికారులతో మరిన్ని సమావేశాలు నిర్వహించి త్వరిత గతిన కృష్ణమ్మ హారతిని పున:ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజమహేంద్రవరంలో గోదావరి హారతి ప్రస్తుతం కొనసాగుతోందని దానిని మరింత పటిష్టవంతంగా నిర్వహించేందుకు కూడా త్వరలో చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కె.పార్ధసారధి మాట్లాడుతూ కృష్ణమ్మ హారతి అనేది ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని దానిని నెలరోజుల్లోగా పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోడం జరుగుతుందని తెలిపారు. అక్కడ టిటిడి లేదా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఒక దేవాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆప్రాంతాన్ని రాష్ట్రానికే ఒక ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని సూచించారు.అక్కడకు వచ్చే పర్యాటకులు,భక్తులు తదితరులకు తగిన భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిశగా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పునరుద్దరించడంతో పాటు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక ప్యాకేజి టూర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పార్ధసారధి సూచించారు.

దేవాదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ 2016 నుండి పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతి నిర్వహించబడేదని కొవిడ్ అనంతరం నిర్వహించలేదని చెప్పారు.దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రతి రోజు నిత్య జలహారతిని దేవస్థానం నిర్వహిస్తోందని తెలిపారు.మరలా కృష్ణమ్మ హరతి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినందును అందుకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని కావున సంబంధిత శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లపై త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఎన్టిఆర్ జిల్లా కలక్టర్ సృజన మాట్లాడుతూ ఇప్పటికే పవిత్ర సంఘమం,ఇబ్రహీం పట్నం ఫెర్రీవద్ద జంగిల్ క్లియరెన్సు పనులను చేపట్టడం జరిగిందని చెప్పారు.విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇఓ రామారావు మట్లాడుతూ కృష్ణమ్మ హారతి నిర్వహణకు 6పంట్లు,10 సెట్ల హరతులు అవసరం ఉందని చెప్పారు.అదే విధంగా మంచి సౌండ్ సిస్టమ్ తోపాటు 13 మంది అర్చకులు వారికి సహయకులుగా మరో 20 మంది సిబ్బంది అవసరం ఉందని అన్నారు.ఇంకా పోలీస్,సిఆర్డిఏ,ట్రాన్సుకో,ఐఅండ్ పిఆర్,అగ్నిమాపక,మున్సిపల్,పర్యాటక తదితర విభాగాల తరపున చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులు వివరించారు.

ఇంకా ఈసమావేశంలో డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ మురళి, విజయవాడ పశ్చిమ డిసిపి టి.హరికృష్ణ,ఇంకా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం దిశగా తొలి అడుగు: పవన్

-**మొదటిపేజీ తరువాయి**

రూ.10 వేలు, రూ.25 వేలకు పెంచారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన పంచాయతీలకు సాధికారత కల్పించేందుకు ఇది కీలక అడుగు. నేను పంచాయతీరాజ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చే దిశగా తొలి అడుగు' అని పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పంచాయతీలకు అధికారాన్ని అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీలను పవన్ ట్యాగ్ చేశారు.

ధాన్యం డబ్బులు రూ.674 కోట్లు రైతు ఖాతాల్లో జమ

-**మొదటిపేజీ తరువాయి**

35,374 మంది రైతుల ఖాతాల్లో రూ.472 కోట్లు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు గోతాలు కూడా అందజేయలేదని విమర్శించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి చెప్పారు.

వైసీపీ అభ్యర్థిగా బొత్స నామినేషన్

-**మొదటిపేజీ తరువాయి**

అభ్యర్థిగా షేక్ సఫీ నామినేషన్ వేశారు.

73 లక్షలు పెరిగిన బొత్స ఆస్తులు

మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల తర్వాత బొత్స సత్యనారాయణ ఆస్తులు రూ.73.14 లక్షలు పెరిగాయి. ఎమ్మెల్సీ స్థానానికి వేసిన నామినేషన్ పత్రాల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించారు. తన పేరిట రూ.11.42 కోట్ల ఆస్తి ఉన్నట్టు పేర్కొన్నారు. తన సతీమణి పేరిట స్థిరాస్తి రూ.4.46 కోట్లు, చరాస్తి రూ.3.92 కోట్లు ఉన్నట్టు చూపించారు.

వైసీపీ రహస్య బంధాలు...

విజయవాడ : ఏపీలో వైసీపీ నేతల వ్యక్తిగత వ్యవహారాలు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. కొద్ది రోజుల కిందట ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యవహారం దుమారం రేపింది. తాజాగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంటి గుట్టు రచ్చకెక్కింది. వైసీపీలో ప్రముఖ నేతల భాగోతాలు ఇలా హైలెట్ అవుతూండటం ఆ పార్టీ ప్రతిష్టను మరింత డ్యామేజ్ చేస్తోంది. గతంతో పవన్ కళ్యాణ్ చట్టబద్దంగా చేసుకున్న వివాహాలపై జగన్ సాగతీస్తూ మరీ సన్నాయి నొక్కులు నొక్కారు.ఇప్పుడు విజయసాయి , శాంతి .. దువ్వాడ శ్రీను, మాధురిల రహస్యబంధాలపై రచ్చ జరుగుతున్నా జగన్ నోరు తెరవడంలేదు. నిజానికి అవేమీ పెద్ద విషయాలు కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు వారి గురించి తెలిసే జగన్ ప్రోత్సహించారని అందుకే ఇప్పుడు బయట పడుతున్నా ఆయన పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తుంది.జగన్‌కు అత్యంత సన్నిహితుడు, పర్సనల్ ఆడిటర్.. జగన్ ఏ-1గా ఉన్న అక్రమాస్తుల కేసుల్లో ఏ-2 నిందితుడిగా ఉన్న ఎంపీ విజయసాయిరెడ్డి వ్యవహారం ఇటీవల పెద్ద రచ్చకు దారితీసింది. దేవాదాయ శాఖ ఉద్యోగిని శాంతి భర్తే ఆయనపై స్వయంగా ఆరోపణలు చేశారు. తన భార్యకు పుట్టిన బిడ్డకు కారణం ఆయనేనని.. డీఎన్ఏ టెస్టులు చేయించుకోవాలని సవాల్ చేశారు. దానిపై వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయితో అంటకాగిన శాంతి పెట్టిన మీడియా సమావేశం కూడా వైరల్ అయింది.విజయసాయి వ్యవహారంలో అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. అన్నింటికీ డీఎన్ఏ టెస్టుతో ఫైనల్ క్లారిటీ వస్తుందని అనుకున్నారు. కానీ విజయసాయిరెడ్డి అందుకు అంగీకరించలేదు. అయితే శాంతి భర్త మాత్రం అదే డిమాండ్ చేస్తూ వచ్చారు. చివరికి విజయసాయిరెడ్డి సుద్దపూసలా సోషల్ మీడియాలో వివరణ ఇచ్చారు. శాంతి చేసిన అన్ని రకాల సాయాలు కూతురిగానే భావించి చేశానని తాను వారింటికి వెళ్లి బిడ్డను ఆశీర్వదించానని.. తన ఇంటికి వస్తే బట్టలు పెట్టానని .. అంతే తప్ప మరేమీ లేదని తండ్రికూతుళ్ల బంధం కలిపేశారు. డీఎన్ఏ టెస్ట్ చేయించుకోవడానికి అంగీకరించకుండా ఆ 67 ఏళ్ల రాజ్యసభ సభ్యుడు లేనిపోని బంధాలు కలుపుతూ వివరణ ఇచ్చి.. సోషల్ మీడియాలో ఇప్పటికీ ట్రోల్ అవుతూనే ఉన్నారుఇక ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ సీరియల్ స్టార్ట్ అయింది. ఒక్క సారి జడ్పీటీసీగా గెలవడం మినహా ఇంకెప్పుడు ఎన్నికల్లో గెలవని దువ్వాడకు జగన్ ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారంటే.. వారిద్దరి సాన్నిహిత్యం అర్థమవుతుంది. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, అచ్చెన్నాయుడులను టార్గెట్ చేయడంలో దువ్వాడ శ్రీనివాస్ ముందుంటారు. నోటికి ఏదొస్తే అది మాట్లాడేసే దువ్వాడ తీరే జగన్‌ని మెప్పించిందని చెబుతారు. అందుకే టెక్కలిలో అచ్చెన్నాయుడుపై పోటీకి వైసీపీ నుంచి ముగ్గురు నేతలు పోటీ పడినా జగన్ ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ వైపే మొగ్గుచూపారంటారు. టికెట్ ప్రకటన సమయానికే దువ్వాడ మరో మహిళతో వివాహేతర బంధం పెట్టుకోవడం వారి కుటుంబంలో చిచ్చుకు కారణమైంది. ఆ విషయాన్ని ఆయన భార్య వాణీ స్వయంగా వెళ్లి జగన్ దగ్గర పంచాయతీ పెట్టారు. దాంతో శ్రీనివాస్‌ని కాదని.. దువ్వాడ వాణిని టెక్కలి ఇన్చార్జ్‌గా ప్రకటించారు ? కానీ జగన్ చివరికి దువ్వాడ శ్రీనివాస్‌కే టిక్కెట్ ప్రకటించారు. ఇండిపెండెంట్‌గా పోటీకి సిద్దమైన దువ్వాడ వాణిని బుజ్జగించారు. అంటే దువ్వాడ ఫ్యామిలీ సర్కస్ గురించి తెలిసి కూడా జగన్ ప్రోత్సహించారన్నమాట.దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం ఇప్పుడు మరింత ముదిరింది. దువ్వాడ శ్రీనివాస్‌కు పెళ్లయి ఇద్దరు కుమార్తెలున్నారు. ఒక కూతురి పెళ్లి కూడా అయింది. ఆయన వయసు కూడా అరవై ఏళ్లకు దగ్గర పడింది. ఇలాంటి సమయంలో ఆయన మరో మహిళతో సహజీవనం చేస్తున్నానని చెప్పకనే చెప్తున్నారు. పైగా అది తప్పని భావించడం లేదంట.. తప్పుగా ఎవరైనా భావిస్తే క్షమించమని చేతులు జోడిస్తున్నారు.ఇప్పటికే దువ్వాడ కుటుంబ కథాచిత్రమ్ రచ్చకెక్కి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. దువ్వాడ ఇంటి ముందు ఆయన కుమార్తెల నిరసనతో మొదలైన వివాదం ఇప్పుడు మరింత ముదిరింది. దాడులు, ప్రత్యారోపణలు వరకు వెళ్లింది. దువ్వాడ ఇంటి రచ్చ కంటిన్యూ అవుతూనే ఉంది. రెండ్రోజుల క్రితం దువ్వాడ ఇంటి ముందు ఆయన కుమార్తెలు ఆందోళన చేయగా.. ఇప్పుడు ఆయన భార్య వాణి వంతు. అర్ధరాత్రి దువ్వాడ ఇంటికి పెద్దకుమార్తె హైందవితో కలిసి వాణి వెళ్లారు. ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడున్న వారు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దువ్వాడ బయటకు రావాలంటూ రాత్రంతా వాణి అక్కడే బైఠాయించి నిరసన చేపట్టారు. వేరే మహిళతో ఉంటూ తమ గౌరవాన్ని, రాజకీయ జీవితాన్ని మంటగలిపారని మండిపడ్డారు.ఆ టైంలో దువ్వాడ వస్తూనే భార్య వాణిపై పరుష పదజాలంతో పేట్రేగిపోయారు. తిట్ల దండకంతో, బూతుపురాణంతో రెచ్చిపోయారు. గ్రానైట్ రాడ్‌తో భార్య, కూతురిపై దాడికి యత్నించారు. ఇరువర్గాల మోహరింపుతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కాగా..ఇంట్లోకి బలవంతంగా వచ్చే ప్రయత్నం చేశారంటూ వాణి, కుమార్తెలపై దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు తనపై దాడి చేశారంటూ వాణి కూడా కంప్లైంట్ చేశారు.ఈ ఎపిసోడ్ కొనసాగుతున్న సమయంలోనే.. మాధురి ఎంట్రీ ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్‌కు, తనకు మధ్య ఉన్నది స్నేహ బంధమే తప్ప మరేమీ కాదని స్పష్టం చేశారు ? వాణి తనపై లేనిపోని నిందలు వేసి రోడ్డుమీదకు లాగడం సరికాదన్నారు. శ్రీనివాస్‌తో తాను ఫ్రెండ్లీ రిలేషన్ షిప్‌లో ఉన్నానని? తాను ఒంటరిగా ఉన్నప్పుడు శ్రీనుకి దగ్గరయ్యాయని తమ బంధం మున్ముందు ఎటు దారి తీస్తుందో చూడాలని పద్దతి చెప్పుకొస్తున్నారుతమ మధ్య రిలేషన్‌పై దువ్వాడ శ్రీను, మాధురిలు తమ స్టైల్లో క్లారిటీలు ఇచ్చేశారు. మొత్తానికి వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను భాగోతం పెద్ద రచ్చకే దారితీస్తోంది. భార్యబిడ్డలపై రాడ్డుతో దాడి చేయాలని చూసిన ఆయన.. రెండేళ్లుగా వాణి తన భాగోగులు పట్టించుకోలేదని మీడియా ముందు తెగ బాధపడిపోతున్నారు. ఆస్తులన్నీ వాణి, పిల్లలకు రాసిచ్చేసానని ఇప్పుడు మాధురితో ఉన్న ఇంటిని కూడా ఇచ్చేస్తే తన పరిస్థితి ఏంటని విచిత్రంగా సభ్యసమాజాన్ని ప్రశ్నించారుదువ్వాడ వ్యవహారం మొదటి నుంచి తేడాగా ఉండటంతో మీడియా, సోషల్ మీడియాలో అందరూ హైలెట్ చేశారు. ఆయన కుటంబం కూడా మీడియా ముందుకు వచ్చి నిర్వాకాల గురించి బయట పెట్టింది. దువ్వాడ, మాధురి కలిసి దిగిన ఫోటోలు వైరల్ అయ్యాయి. ఫలితంగా ఇప్పుడు వైసీపీ పరువు మరింత దిగజారి పోతోంది. వైసీపీ అధినేత జగన్ ప్రత్యర్థుల పర్సనల్ లైఫ్‌పై విమర్శలే కాని.. తన పార్టీ నేతల వ్యక్తిగత ప్రవర్తనను అసలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లే పార్టీకి ప్రస్తుత దుస్థితి పట్టిందంటున్నారు.అంబటి రాంబాబు ఆడియో టేపులు బయటపడి పెద్ద దుమారం రేగింది. దాని తర్వాత కూడా ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

ప్రకాశం

ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్

ANDHRA PRADESH FEDERATION OF CHAMBER OF COMMERCE & INDUSTRY
WORKING COMMITTEE MEETING

పొదిలి పట్టణ అధ్యక్షుడిగా ఒగ్గు వెంకట రామయ్య

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 12)

పొదిలి పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధికార ప్రతినిధి ఒగ్గు వెంకట రామయ్య నియమితులయ్యారు. ఆదివారం ఒంగోలులోని లాస్య హోటల్ నందు ఆంధ్రప్రదేశ్ (తరువాయి 4లో...)

భూసంబంధిత సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహణ

మంత్రి డోలా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 12)

భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 16 నుంచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో రెవెన్యూ సదస్సులపై జరిగిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొని మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొనివున్న భూ వివాదాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజల వద్దకే పాలన' తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిం చాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ఈ నెల 15న ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అందులో భాగంగా ఆగస్టు 16వ తేదీ నుంచి 45 రోజులపాటు ఈ కార్యక్ర మం జరుగుతుందని మంత్రి తెలిపారు. మరో 45 రోజుల్లో సమస్య పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని మంత్రి వివరిం చారు. నిజమైన లబ్ధిదారునికి న్యాయం జరగడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని, గ్రామ స్థాయిలో నెలకొని వున్న భూ సమస్యలను గ్రామాల్లో జరిగే రెవిన్యూ సదస్సుల దృష్టికి తీసుకొని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని ఈ సందర్భంగా మంత్రి రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మీ కోసం కార్యక్రమంలో వచ్చే సమస్యల్లో 80 నుండి 90 శాతం రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు రావడం జరుగుచున్నదని, వీటికి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న రెవెన్యూ సదస్సులను లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు (తరువాయి 4లో...)

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వయోవృద్ధులకు శ్రవణ యంత్రాలు పంపిణీ

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
మీకోసం

ఒంగోలు కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం జరిగిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో జిల్లాలోని పలువురు దివ్యాంగులు, వయోవృద్ధులు తమకు మూడు చక్రాల సైకిళ్లు, శ్రవణ యంత్రాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చనని తగిన చర్యలు నిమిత్తం ఆదేశించారు. దీంతో సహాయ సంచాలకులు వారు దరఖాస్తుదా రులైన రుద్రపాటి ఏలేషా, పాలేటి ప్రభుదాసు, సోమవరపు స్టీఫెన్, యామర్తి రాజా, కుంచాల ఎలేషా,సోమేపల్లి హిమబిందు, రామదుర్గం బాల వెంకటేశ్వర్లు, మేడ రామకృష్ణ, సయ్యద్ బాషా అను 9 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకళ్ళు,బెజవాడ వెంకట సుబ్బమ్మ, పబ్బిశెట్టి శ్రీరామ్ మూర్తి పాలేటి చిన వెంకటేశ్వర్లు, ఇరువురి వెంకటేశ్వర్లు అను 4గురు వయోవృద్ధులకు శ్రవణ యంత్రములను సమకూర్చారు. వీరందరికీ కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఏ.తమిమ్ అన్సారియా చేతుల మీదుగా (తరువాయి 4లో...)

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, ఒంగోలు
మీకోసం

ముఖ్యమంత్రితో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే భేటీ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

వెలగపూడి సచివాలయంలోని సీఎం చాంబర్‌లో సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్‌కు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు.

ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

RASK
20 AUGUST-2024
COMMITTEE MEETING
Mopup Day

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 12)

ప్రజా సమస్యల పరిష్కారవేదిక 'మీకోసం' కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీలు సీరియస్‌గా పరిగణనలోకి తీసుకొని సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పునరుద్ఘాటించారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె. అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 196 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'మీకోసం' కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అర్జీలను పరిష్కరిస్తున్న తీరును ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారులు పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలిపారు. మొక్కుబడి సమాధానాలతో అర్జీదారులకు ఎండార్స్మెంట్ ఇచ్చేసి సమస్యను పరిష్కరించినట్లుగా రికార్డుల్లో చూపితే సహించబోనన్నారు. క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కావాల్సిందేనని, పరిష్కరించలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని శాఖలు నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించకపోగా, కొన్ని శాఖలు అసలు ఆ అర్జీలనే చూడక పోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల తీరు మారకపోతే మెమోలు ఇస్తామని హెచ్చరించారు. కేవలం అర్జీల పరిష్కారంలోనే కాదనీ, 'మీకోసం' కార్యక్రమానికి హాజరు విషయం లోనూ సమయపాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ఉదయం 9.55 గంటల కల్లా అధికారులందరూ హాజరుకావాలని ఆదేశించారు. (తరువాయి 4లో...)

క్రీడలకు టిడిపి ప్రభుత్వం పెద్దపీట

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు

ఎన్ఆర్ ఒలంపియాడ్ స్కూల్లో జరిగిన ప్రధానోత్సవ సభలో

క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల

4

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

క్రీడలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని ఒంగోలు

భూసంబంధిత సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహణ

మొత్తం 45 రోజులపాటు జిల్లా అంతటా పూర్తిస్థాయిలో అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 13వ తేదీ నాటికి గ్రామాల వారీగా సదస్సుల నిర్వహణ షెడ్యూల్ ను రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఉదయం 9 గంటల నుంచి రెవిన్యూ సదస్సు ప్రారంభమౌతుందని, ఈ కార్యక్రమంలో అన్నీ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు భాగస్వాములను చేయడంతో పాటు గ్రామాల్లో రెవిన్యూ సదస్సుల ఆవశ్యకత పై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను ఏ రోజుకా రోజు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని కూడా నియమించడం జరిగిదని కలెక్టర్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సు లో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్, దేవదాయ, వక్ఫ్ శాఖల ప్రతినిధులు, రిజిస్ట్రేషన్‌శాఖ అధికారి, అటవీ శాఖ అధికారితో కూడిన కమిటి పాల్గొనటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. తొలుత జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర రావు, ఈ నెల 16 తేదీ నుండి జరుగనున్న రెవిన్యూ సదస్సుల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఆక్రమణకు గురి కావడం జరిగిందని, వాటిని పూర్తి స్థాయిలో పరిశీలనా చేసి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గతంలో వున్నా అసైన్డ్ కమిటీ ని తిరిగి పునర్దరించాలని ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరడం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బి ఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ గొట్టిపాటిలక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సేవాధికార సంస్థ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్

ING COMMITTEE M
: Sri kalaga Bhas
ent, A
1-8 Time : 0 a.m

ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఒగ్గు వెంకట రాయ్యను పట్టణ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మిత్రులు ఒగ్గు వెంకట రామయ్యకు ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా కృషి, సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.

ఉలవపాడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కందుకూరు సీఐ కె వెంకటేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)

మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్‌ను కందుకూరు నూతన సీఐ కె వెంకటేశ్వరరావు సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది అందరికీ తగిన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఉలవపాడు మండలం కరేడు గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి సైబర్ మోసాల పట్ల అవగాహన, రోడ్డు ప్రమాదాలపై అవగాహన , ప్రజలందరూ ఎలాంటి గొడవల్లో పాల్గొనకుండా సామరస్యంగా మెలగాలని సీఐ, ఎస్ఐ బాజిరెడ్డి తెలిపారు.

బహుమతులు ప్రదర్శిస్తున్న చిన్నారులు

మధురకవి మల్లవరపు జాన్ ఘనంగా జయంతి సభ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

తన పద్య కవితా శక్తితో ఎందరో విద్యార్థులను సాహితీవేత్తలుగా తీర్చిదిద్దిన మధురకవి మల్లవరపు జాన్ అని అపెక్స్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ కే .శివ కోటిరెడ్డి పేర్కొన్నారు. మధురకవి మల్లవరపు జాన్ జయంతిని పురస్కరించుకుని జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఒంగోలు సుజాతనగర్ అపెక్స్ హైస్కూల్లో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జానుడి కన్వీనర్ వై. విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా శివ కోటిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. మల్లవరపు జాన్ కేవలం ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా మధుర సాహిత్య భారతి సాహితీ సంస్థ స్థాపించి ఎంతో సాహిత్య కృషి చేశాడని అన్నారు. ఆయన కుమారుడు డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు తండ్రి బాటలో విశేషంగా సాహిత్య కృషి చేశారని అన్నారు. సభలో జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ తమ గురువు స్మారకార్థం ప్రతియేటా పద్యాల పోటీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలుగా పాఠశాల ఉపాధ్యాయినులు కె.పద్మ, వి. శ్రీలక్ష్మి వ్యవహరించగా 50 మందికి పైగా చిన్నారులు పద్యాల పోటీలో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన వేంకటేశ్వరి, ఋషితాంజలి,చైత్రలకు నగదు బహుమతులు రు.1000,500,300లు తో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు. మొత్తం 50 మందికి పైగా విద్యార్థులు ఈ పద్యాల పోటీ కార్యక్రమంలో పాల్గొనగా అపెక్స్ స్కూల్ ఏవో కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

ఆ తరువాత వస్తే గైర్హా జరుగా పరిగణించి మెమో ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఝాన్సీలక్ష్మి, వరకుమార్, లోకేశ్వరరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ

PANCHAYAT RAJ
Welcome to the Participants and Dignitaries
Refresher Training to Sarpanches and Panchayat Secretaries

(షణ్ముక వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 12) మార్కాపురం ఎంపీడీవో తోట చందన అధ్యక్షన మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు 3 రోజుల రిఫ్రెషర్ శిక్షణను ప్రారంభించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రణాళికలపై శిక్షణ ఇవ్వనున్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం చందన ఏపీ పంచాయితీ రాజ్ చట్టం 1994, రాజ్యాంగంలోని నిర్బంధ నిబంధనలు, పంచాయతీల్లో తప్పనిసరిగా 90 రోజుల్లో సాధారణ సభ నిర్వహించాలని, సొంత ఆదాయ వనరులు తదితర అంశాలను వివరించారు. ఈఓపీఆర్‌డీ రామ్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఉత్సాహంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా రేపు షెడ్ ఫీల్డ్ విజిట్ నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వయోవృద్ధులకు శ్రవణ యంత్రాలు పంపిణీ

మూడు చక్రాల సైకిళ్ళు,శ్రవణ యంత్రములను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

క్రీడలకు టిడిపి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. జై భీమ్ ఫౌండేషన్‌లో నిర్వహించిన ఫుట్బాల్ క్రికెట్ పోటీల బహుమతి ప్రధానోత్సవం ఒంగోలు ఎన్ ఆర్ ఒలంపియాడ్ స్కూల్లో జరిగింది. గెలుపొందిన విజేతరకు దామచర్ల జనార్దన్ చేతుల మీదుగా అందజేశారు. బహుమతి ప్రధానోత్సవానికి వచ్చిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు ఎన్ఆర్ ఒలంపియాడ్ చైర్మన్ డాక్టర్ పటమట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ జై భీమ్ ఫౌండేషన్ చిక్కాల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలు నిర్వహించటం చాలా మంచికార్యక్రమం అని అన్నారు.దేశభక్తి ప్రేరేపిత కార్యక్రమాలు నిర్వహిస్తే వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. క్రీడల్లో విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండి మక్కువ పెంచుకోవాలని పేర్కొన్నారు. మునుముందు కార్యక్రమాలు నిర్వహిస్తే తాను సహకరిస్తానని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మండల మురళీకృష్ణ జనసేన నాయకులు రియాజ్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు మండవ లావణ్య, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్ భాష పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సభానంతరం క్రికెట్, ఫుట్బాల్ పోటీలలో విజేతలైన అపెక్స్ ,నారాయణ, ఆక్స్ఫర్డ్, నారాయణ, అపెక్స్ స్కూల్, స్కూళ్ల క్రీడాకారులకు ట్రోఫీలను మెమొంటోలను అందజేశారు.

హలో మాదిగ ఛలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
30 సంవత్సరాల మాదిగల వాంఛను సాకారం చేసి విజయం సాధించి మాదిగ బిడ్డలకు బంగారు భవిషత్‌కు బాటలు వేసిన మంద కృష్ణమాదిగ ఈ నెల 13వ తేదిన ఢిల్లీ నుంచి సికింద్రాబాద్ వస్తున్న మంద కృష్ణమాదిగకు ఘన స్వాగతం పలకడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా జరిగే విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయడం కోసం ఘట్ కేసరి మండలం అ ముఖ్యులతో మేడ్చల్ ఇన్చార్జి మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ, జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో మండల, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఆశా వర్కర్‌గా తళాకోళ రూతమ్మ కేంద్ర పురస్కారానికి ఎంపిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
78వ స్వాతంత్రదినోత్సవ సందర్భంగా ప్రకాశం జిల్లా, పీర్లమాన్యం పట్టణ ఆరోగ్యకేంద్రం, సచివాలయం సుజాత నగర్ 53 లో పనిచేస్తున్న ఆశా వర్కర్ తళాకోళ రూతమ్మ జిల్లా నుంచి ఉత్తమ ఆశాగా జాతీయ స్థాయిలో ఆమె చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆగష్టు 15న ఉత్తమ సేవ పురస్కారం అందించుచున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ సేవలకు గుర్తింపు ఎప్పుడు ఉంటుందని ప్రకాశం జిల్లా ఆషా వర్కర్‌కు ఈ అవార్డు రావటం సంతోషంగా, గర్వంగా ఉందని , ప్రతి ఆషా కార్యకర్త రూతమ్మను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రములో మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు , డీపీవో సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఆపస్ నల్ల బ్యాడ్జీలతో నిరసన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సూచనల మేరకు సోమవారం మధ్యాహ్నం విరామ సమయంలో పాఠశాలల్లో నిరసన వ్యక్తం చేయడము జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె మల్లికార్జునరావు, టి దిలీప్ చక్రవర్తి తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాలతో సమావేసాన్ని ఏర్పాటు చేసి విద్యాశాఖలో ఉన్నటువంటి సమస్యలు గురించి చర్చించకపోవడం బాధాకరమని, గత ప్రభుత్వం తీసుకొచ్చి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసినటు వంటి జీవో నెంబర్ 117, 128 ద్వారా పాఠశాలలలో వర్క్ అడ్జస్ట్మెంట్లు జరపడం ఉపాధ్యాయులను మిగులుగా చూపించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాల సమావేశం ఏర్పాటు చేయక పొగా దీనివల్ల విద్యా శాఖలో జరుగుతున్న నష్టం సమస్యలు ప్రభుత్వము ఆలోచించకపోవడం శోచనీయమని, విద్యా వ్యవస్థలో మరిన్ని సమస్యలు పుట్టుకొచ్చే ప్రమాదం ఉందని కావున తక్షణం జీవో నెంబర్ 117 ను రద్దుచేసి విలీనం చేసిన తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలకు అప్పగించాలని, పదోన్నతులు నిర్వహించి, ఖాళీ అయిన పోస్టులకు విద్యా వాలంటీర్లను నియమించి తిరిగి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి బలోపేతం చేయాలని, దీనికి సంబం ధించి ఉపాధ్యాయ సంఘాల నుంచి తగిన సలహాలు, సూచనలను ప్రభుత్వం స్వీకరించాలని, అప్పటివరకు వర్క్ అడ్జస్ట్మెంట్లను వాయిదా వేసి త్వరితగతిన చర్చలకు పిలిపించాలని, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రకాశం జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

“ప్రతి చుక్క - ఎక్కువ పంట” పథకం అమలు పై ఎంపీ మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో “ప్రతి చుక్క ఎక్కువ పంట” పథకం అమలు, లక్ష్యాలు, విజయాలు, కరువు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి పథక లాభాలపై అవగాహన గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సహాయక మంత్రి, రాంనాద్ ఠాకూర్ సమాధానమిస్తూ వ్యవసాయంలో నీటి వినియోగ సామర్ధం పెంపు లక్ష్యంతో, పంట ఉత్పాదకత అదాయాన్ని పెంచుటకు సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతను ప్రోత్సహించుటకు, రైతులకు అవగాహన కల్పించుటకు ప్రభుత్వం “ప్రతి చుక్క - ఎక్కువ పంట” పథకాన్ని 2015-16 నుంచి రాష్ట్ర కృషి వికాస్ యోజన క్రింద అమలు చేయుచున్నదని తెలిపారు. ఈ పథకంలో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతతో, గత ఐదేళ్లలో దేశం మొత్తంలో 48,02,579 మంది రైతుల 53,68,297 హెక్టార్ల భూమి వినియోగంలోకి రాగా, ఆంధ్రప్రదేశ్ లో 2,73,888 మంది రైతుల 3,09,111 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. కాగా ప్రకాశం జిల్లాలో 31,384 హెక్టార్ల భూమి వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. నీతి ఆయోగ్ సంస్థ ఆధ్యాయనం ప్రకారం పొలంలో నీటి వినియోగ సామర్ధ్యం, పంట ఉత్పాదకత, ఉపాది అవకాశాల సృష్టి, రైతుల ఆదాయం పెంపు వంటి జాతీయ ప్రాధాన్యతలు కలిగి ఉన్నాయని తెలిపారు. నీటి కొరత, భూగర్భ జలాలు లేని మైదాన ప్రాతాల్లో సూక్ష్మ నీటిపారుదల సాంకేతికత వినియోగానికి ప్రాధాన్యతను ఈ పథకం ఇస్తుందని, కృషి విజ్ఞాన్ కేంద్రాలు రైతులకు పలు పంటలపై శిక్షణతో పాటు క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి సమర్ధవంత నీటిపారుదల పద్దతులు, సాంకేతికతను తెలియజేస్తాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

వితంతు పింఛన్లపై అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 12)
వితంతువులు వితంతు పింఛను పథకంపై అవగాహన కలిగి ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎంకేఆర్ గిరిజన కాలనీ నందు రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వితంతువులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వితంతువులకు వితంతు పింఛను గురించి అవగాహన కల్పించారు. అర్హత ఉండి వితంతు పెన్షన్ అందని వాళ్ళు మరల అప్లై చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఏడవ సచివాలయం సంక్షేమం మరియు అభివృద్ధి కార్యదర్శి వాసు బాబు, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

కలెక్టర్‌ను కోరిన వర్కింగ్ జర్నలిస్టులు

ప్రైవేటు విద్యాసంస్థలు, జర్నలిస్టు ప్రతినిధులతో సమావేశానికి కలెక్టర్ ఆదేశం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 12)
జిల్లాలో వివిధ ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా సంస్థలలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు కుటుంబాల్లోని పిల్లలకు ప్రైవేట్ హై స్కూల్స్, కాలేజీల్లో 50% ఫీజు రాయితీ, 15% సీట్లు కేటాయింపుకు అవకాశం కల్పించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జేవీ మురళిని వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినత పత్రం అందజేశారు. జిల్లాలో వివిధ ప్రింట్ , ఎలక్ట్రాన్ మీడియా సంస్థలలో అనేకమంది పేద జర్నలిస్టులు విధులు నిర్వహించుచున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ వర్గాలకు చెందిన జర్నలిస్టుల పిల్లలకు సీట్లు కేటాయింపుతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో రాయితీ ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని వర్కింగ్ జర్నలిస్టులు కలెక్టర్ కోరారు. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు అక్రిడిటేషన్‌ను ప్రామాణికం లేకుండా అందరు జర్నలిస్ట్‌ల పిల్లలకు ప్రైవేటు స్కూల్స్, కాలేజీలలో జర్నలిస్టు పిల్లలకు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు చేపట్టి జిల్లాలోని జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందించమని వర్కింగ్ జర్నలిస్టులు కలెక్టర్లను కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల అభ్యర్ధన మేరకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యాసంస్థల ప్రతినిధులు, ఎలక్ట్రాన్ అండ్ ప్రింట్ మీడియా ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన పిల్లలకు ఫీజు, సీట్లు కల్పించే విషయంలో సహకారం అందించే విధంగా తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అఫీషియల్ మీడియా కోఆర్డినేటర్ ఎన్.నాగార్జున, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ధనరాజ్, నారాయణ, స్టాలిన్, శ్రీకాంత్, విశాలాంధ్ర బ్యూరో ప్రశాంత్, గుమ్మడి సూర్యప్రకాష్, బొల్లాపల్లి బెన్ని బాబు, సిహెచ్ వి సుబ్బారావు, అనిల్, తదితరులు ఉన్నారు.

ఘనంగా గ్రంథాలయ పితామహులు స్వర్గీయ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)
మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహులు స్వర్గీయ ఎస్ఆర్ రంగనాధన్ జయంతిని పురస్కరించుకొని గ్రంథ పాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి గ్రంథాలయ పాలకుడైన డి.కోటేశ్వరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆజాది కా అమృత్ మహొత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతీయ జెండాల ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర సమర వీరులను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

(షణ్ముఖ వెలుగు, ఆత్మకూరు, ఆగస్టు 12)
రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం పున:ప్రారంభించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ పేర్కొన్నారు. స్థానిక ఆత్మకూరు పట్టణం లేబర్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ మాట్లాడుతూ ఏఐసిసిటీయూ పోరాట ఫలితంగా 2019లో మాజీ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంక్షేమ బోర్డు నందు రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు నందు నాలుగు లక్షల మంది సభ్యులుగా చేరడం జరిగింది. కానీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి భవన నిర్మాణ కార్మికులకు ఏడు రకాల పరిహారం రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేవారయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి 18 వందల కోట్ల రూపాయలు నవరత్నాల సంక్షేమ పథకాల మళ్లించి కార్మికులకు తీరని అన్యాయం చేశారని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32,000 వేలమంది కార్మికులు సంక్షేమ బోర్డుకు పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్కరికి కూడా పరిహారం ఇవ్వలేదని వారన్నారు. ఇప్పుడు ఏర్పడిన నూతన రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి ప్రారంభించాలని వారు పేర్కొన్నారు.32,000 మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి పరిహారం మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఉచిత ఇసుక పాలసీని ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

పని సర్దుబాటు కౌన్సెలింగ్ విధానాన్ని బాయ్‌కాట్

యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై

మండల విద్యాశాఖాధికారి కార్యాలయము

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 12)
ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మండలాల్లో జరిగే పని సర్దుబాటు కౌన్సెలింగ్ విధానాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జీవో నెంబర్ 117వెంటనే రద్దుచేసి జీవో నెంబర్ 53 ద్వారా పని సర్దుబాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని పేద బడుగు,బలహీన వర్గాల పిల్లలకు విద్యను దూరం చేయకుండా పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో కొనకనమిట్ల మండల విద్యాశాఖ అధికారి 1,2 ఎస్.కె డాంగే షరీఫ్, బరిగే నరసింహారావు లకు మెమోరండం ఇచ్చారు. కొనకనమిట్ల మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కే నాసర్ మహమ్మద్, కామేశ్వరరావు పోలు శ్రీనివాస్‌రెడ్డి, కాసు తిరుపతిరెడ్డి, బి కృపారావు, వేల్పుల రమేష్, జి.సుజాత, జే వెంకటేశ్వర నాయక్, పూసపాటి వెంకటేశ్వర్లు, వాకా శ్రీనివాస్‌రెడ్డి, జి భారతీదేవి, డి నాగలక్ష్మి, డి సంధ్యారాణి, పి శ్రావణి, ఏ సరస్వతి, పి రాజా, మర్రిపూడి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష సమాజంలో మరొకటి ఏమీ ఉండదు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష నేటి సమాజంలో మరొకటి ఏమీ లేదని అందువల్ల ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపానికి గురి కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతమైన శ్రద్ధ కనబరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అన్నారు. జాతీయ యాంటీ ర్యాగింగ్ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఏ.కే.యూ. సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏకేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ వ్యవస్థల్లోనూ, విద్యా సంస్థలలోనూ వెలుగు చూడకుండా అనేక విషయాలు జరుగుతూనే ఉంటాయని, అయితే వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా నాకు తెలియదు అని చెప్పడం చట్ట ప్రకారం సరికాదన్నారు. యాంటి ర్యాగింగ్‌కు సంభంధించిన మూడు చట్టాలు మహిళల చేతుల్లోనే ఉన్నాయని, పరిచయాల పేరుతో ఈ ర్యాగింగ్ అనేది కొంత మేరకు ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటుందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి నేటి సమాజంలో స్త్రీల వేషధారణపై కామెంట్ చేసినా, తరగతి గదిలో అమ్మాయిని ఉంచి గడియ వేసినా, మహిళల అనుమతి లేకుండా వారి ఫోటోలు తీసినా, ఫోన్ ద్వారా అనుచితమైన సందేశాలు పంపినా కూడా చట్ట రీత్యా శిక్షింప బడతారని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు, మనో విజ్ఞాన వైద్యులు చెబుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని మహిళల పట్ల, సున్నితమైన మనస్తత్వం కలిగిన బాలికల పట్ల ఎలాంటి అసభ్య ప్రవర్తన చేయరాదని, ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు ఒక్కో పర్యాయం ఆత్మ హత్యలకు దారి తీస్తున్నాయని ప్రొఫెసర్ మూర్తి వివరించారు. ఒకప్పుడు సరదాగా జరిగే పరిచయ కార్యక్రమాలు, నేడు వికృత చేష్టలకు నిలయంగా మారడం వల్ల బాలికలు,మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. యూ.జి.సి.సూచనల మేరకు జాతీయ యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలలో భాగంగా ఏ.కే.యూ.లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ర్యాగింగ్ పై 1997 లోనే తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం నిషేధాన్ని విధించడం జరిగిందని అన్నారు. విద్యా సంస్థల్లో ఒకప్పుడు సీనియర్లు, జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసే వారని అదికాస్తా నేడు వికృత రూపం దాల్చి ప్రాణాంతకంగా మారిందని అన్నారు. ర్యాగింగ్ లేని విశ్వ విద్యాలయంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీని నేటి సమాజంలో నిలిపేందుకు ఏ.కే. యూ.లో పనిచేసే ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో బాధ్యతాయుతంగా పని చేయాలని ప్రొఫెసర్ హరిబాబు ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. ఒంగోలు వన్ టౌన్ సి.ఐ. వై.నాగ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో ర్యాగింగ్ అనేది విద్యార్థుల ఆత్మహత్యలకు దారి తీస్తుండటం బాధాకరమని అన్నారు. ఇటువంటి ర్యాగింగ్ భూతాన్ని మొగ్గ దశలోనే త్రుంచి వేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తమకు కూడా సహకరించాలని కోరారు.ఇటీవల కాలంలో ర్యాగింగ్ తో బాటు కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం కూడా అక్కడక్కడా జరుగుతోందని, ఈ విషయాలను ఆయా కళాశాలలకు చెందిన ప్రధానాచార్యులు తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే, విద్యార్థులు చెడు ప్రవర్తనకు లోను కాకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ ఇస్తామని వివరించారు.ఈ సమావేశానికి ముందుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నిర్మలా మణి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు లతో బాటు అతిథులను సభావేదిక పైకి లాంఛనంగా ఆహ్వానించారు. వి.సి, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్,.సి.ఐ.తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరి బాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్, సి.ఐ. వై. నాగరాజు తదితరులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ మండే, హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో డి.ఓ.ఏ. డాక్టర్ జి. సోమ శేఖర, సిడిసి డీన్ డాక్టర్ డి. వెంకటేశ్వర రెడ్డి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ అంచుల.భారతీ దేవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవి వరప్రసాద్, సహాయ ఆచార్యులు డాక్టర్ అమృత వల్లి, డాక్టర్ హాసన్, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ పి.వెంకటరావు, పలువురు అతిథి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విసి ప్రొఫెసర్ మూర్తి
ఏకేయూలో ఘనంగా జరిగిన
యాంటి ర్యాగింగ్ దినోత్సవ వేడుకలు

Welcome to
National Anti - Ragging Day
12th August | National Anti - Ragging week : 12 - 18 August
ANDHRA KESARI UNIVERSITY - O
ANDHRA KESARI
UNIVERSITY
ONGOLE

ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం

ఎస్పీ ఏఆర్ దామోదర్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 94 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 12)

ప్రజల నుంచి అందే ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క రాతపూర్వక వినతులను ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్ట పరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ, ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ఒంగోలు దిశా సీఐ షేక్ ఖాజావలి, ప్యానెల్ అడ్వొకేట్ బివి శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎబిఎం స్థలంలో అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపి వేయాలి

ఎంబిఎఫ్ఏ ప్రెసిడెంట్ జె దేవానందం

(షణ్ముక వెలుగు, మార్కాపురం, ఆగస్టు 12)

ఏబీఎం స్థలంలో అక్రమంగా నిర్మించిన భవనాలన్నిటిని తొలగించాలని అక్రమ నిర్మాణాలను నిలిపి వేయాలని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె దేవానందం సుమారు 50 మంది మహిళలు, 20 మంది పాస్టర్లు, 80 మంది పెద్దలు సోమవారం మార్కాపురం మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ ద్వారా స్వాతంత్రం రాకపూర్వమే 1943వ సంవత్సరములోనే మార్కాపురం బ్యాక్ చెస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ కు పాఠశాల విద్య నిమిత్తము ఎబిఎం హైస్కూల్ తో కలిపి ఎ 39.99 సెంట్లు అగ్రిమెంట్ ద్వారా అప్పగించడం జరిగినదని ఎబిఎం హైస్కూల్ యాజమాన్యం ద్వారా కొన్ని దశాబ్దాల నుంచి నిర్వహించబడుతుందన్నారు. ఈ నేపథ్యంలో టి స్టీఫెన్ ప్రభాకర్‌పాల్ అక్రమంగా నాదెళ్ల నాగవేణి కి విక్రయించి రిజిస్ట్రేషన్ చేశారని, ఆ రిజిస్ట్రేషన్ చెల్లదని, ఎబిఎం, ఎంబిఎఫ్ఎ సంస్థలు పన్నులు మినహాయింపు గల మతపరమైన చారిటబుల్ ట్రస్ట్ అయినందున ఎవరైనా క్రయ, విక్రయాలు చేయడానికి అధికారం లేదని తాము మార్కాపురం కోర్టులో కేసు వేయగా అక్రమముగా చేసిన రిజిస్ట్రేషన్‌లు చెల్లవని కోర్టు తీర్పు చెప్పిందన్నారు. అయినప్పటికీ అక్రమంగా నిర్మాణాలు చేపట్టారన్నారు. రెండు మూడు దశాబ్దాలుగా మేము న్యాయపరమైన పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. 2019వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు వేయగా మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్‌కు చెందిన ఎబిఎం స్థలములో అక్రమ నిర్మాణాలను, అనధికార కట్టడాలను గుర్తించి ఎనిమిది వారాలలోగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌కు సూచనలిస్తూ ఫిబ్రవరి 8, 2023వ సంవత్సరంలో ఏపీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అప్పటినుంచి అప్పటినుంచి ఇప్పటివరకు మున్సిపల్ కార్యాలయము, సబ్ కలెక్టర్ కార్యాలయము లలో పలుమార్లు అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తూనే ఉన్నామన్నారు. పలు పర్యాయములు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశామన్నారు. అయినప్పటికీ అధికారుల్లో ఏమాత్రం చలనం లేదని వాపోయారు. గౌరవ ఎ పి హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోగా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారికి భవన నిర్మాణాలకు మార్కాపురం టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ అప్రూవల్స్ జారీ చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఇటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గౌరవ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేసి, దురాక్రమణదారులు అక్రమంగా నిర్మించిన భవనా లను తొలగించి, ప్రస్తుతం చేస్తున్న నిర్మాణాలను నిలిపివేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయకపోతే మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్‌లో ఉన్న 42 బాప్టిస్ట్ సంఘములలోని వేలాది మంది క్రైస్తవులతో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. వైస్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి చిన్న కాశయ్య, కరెస్పాండింగ్ సెక్రెటరీ అబ్రాహాం డ్యానియేల్, ట్రెజరర్ జెడ్డా పీటర్ పాస్టర్, సీనియర్ పాస్టర్లు రెవ. పులుకూరి ఆంద్రూస్, రెవ. డా.ఎన్. విజయ భాస్కర్ రావు, రెవ. పసుమర్తి శామ్యూల్, సంద్రపాటి జాన్ తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

సెల్ టవర్ నిర్మాణ పనులు అడ్డగింత

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 12)

కనిగిరి మున్సిపాలిటీ కొత్తపేట పరిధిలోని ఆర్టీసీ డిపో ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానిక ప్రజలు సోమవారం అడ్డుకున్నారు. సెల్ టవర్ నిర్మాణం జరగడం వలన ఆరోగ్య తలెత్తుతాయని, ఇక్కడ నిర్మాణం జరగడానికి వీల్లేదు అంటూ నిర్మాణ పనులు జరగడానికి నిర్మాణ పనులు నిలిపివేయాలని నినాదాలు చేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆ ప్రాంతానికి చేరుకొని సెల్ టవర్ నిర్మాణము వలన ఎటువంటి ఇబ్బంది ఉండదని పనులు యధావిధిగా కొనసాగు తాయని స్థానికులకు తెలిపారు. దీంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి అని చెప్పిన మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సెల్ టవర్ నిర్మాణ పనులు కొనసాగిస్తే ఆందోళన చేపడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రెండు నెలల వ్యవధిలోనే అరాచకాలు, దాడులు

నిరసన తెలిపిన వైసీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, ఆగస్టు 12)

విజయవాడలోని సామాజిక న్యాయ మహాశిల్పాన్ని కక్షపూరితంగా నామఫలకంలోని అక్షరాలు తొలగింపును ఖండిస్తూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో దోర్నాల మండల వైసిపి కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎస్సీ సెల్ నాయకులు కోడి మోహన్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడలోని అంబేద్కర్ విగ్రహంపై దాడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలో అరాచకాలు దాడులు జరుగుతున్నాయని, ప్రజలంతా ఇబ్బందులు, భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని తప్పుదారి పట్టిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుమ్మ యల్లేష్, చిన్న గుడిపాడు సర్పంచ్ వల్లభనేని పవన్ మల్లికార్జున, యక్కంటీ వెంకటేశ్వర రెడ్డి, వెన్నా వెంకటేశ్వర రెడ్డి,గుండారెడ్డి రమణారెడ్డి, రావిక్రింది రామారావు, ఒంటేరు నాగేశ్వరరావు, మండ్ల వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, దళిత సంఘాల నాయకులు, వివిధ సామాజిక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత ఉప రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

అధికారులను ఆదేశించిన

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

Public Grievance Redressal System (PGRS)

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ జిల్లా పర్యటనకు ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 17న భారత ఉపరాష్ట్రపతి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి పర్యటన కార్యక్రమంను ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఉప రాష్ట్రపతి కార్యాలయ కార్యదర్శి ఆమోదం పొందిన కార్యక్రమం మేరకు ఎక్కడా ఎటువంటి మార్పులకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు కు అవసరమైతే పక్క జిల్లాల నుండి సిబ్బందిని పిలిపించాలన్నారు. పోలీస్ కవాతు మైదానంలో మూడు హెలిప్యాడ్ లను సిద్ధం చేయాలన్నారు. కాన్వాయ్ లోని వాహనాలు పూర్తి కండిషన్ లో ఉండేవిధంగా, అదేవిధంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఉంచాలన్నారు. పోలీస్ కవాతు మైదానం నుండి ఉప రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెంకటాచలం మండలంలోని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్ లో కార్యక్రమం ముగించుకుని తిరిగి పోలీస్ కవాతు మైదానం చేరేంత వరకు వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను భాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, డిఆర్ఓ లవన్న, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 98 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులకు నెల్లూరు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సూచించారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ జి కృష్ణ కాంత్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్.పి. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సీహెచ్ సౌజన్య, టౌన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణాభివృద్ధి గాలికి వదిలేశారు

పడుగుపాడు జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

రహదారులు అభివృద్ధికి సూచకమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. పడుగుపాడు వద్ద నేషనల్ హైవే తో నెల్లూరు సిటీని అనుసంధానం చేసే ఫోర్ లైన్ రోడ్డు పై గల సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి గాలికి వదిలేశారని ఎక్కడా అభివృద్ధి జరిగిన దాఖలాలు కూడా లేవన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మేజర్ పంచాయితీలో మంచి రోడ్లు డ్రైన్లు ఉండాలనేది తన ఆశయమన్నారు. గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అనే గాంధీజి సిద్ధాంతాన్ని ఆచరణలో పెడుతున్నామని ఇటీవల 'క్లీన్ కోవూరు' పేరిట విపిఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరులో చేపట్టిన మురుగు కాలువలలో పూడిక తీత కార్యక్రమాన్ని గుర్తు చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి రోడ్లు వేయించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, డీసీఎన్ శ్రీనివాసులు, పెంచలయ్య, రాకీ, సూరిసెట్టి శ్రీనివాసులు రెడ్డి, కాటంరెడ్డి చంద్రారెడ్డి, ఆవుల వాసు, షేక్ ఫిరోజ్, నాజిర్, తదితరులు పాల్గొన్నారు.

పది మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

రూ.55,800 నగదు స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 12)

మండలంలోని రాజుపాలెం గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న పొదిలి ఎస్ఐ జి కోటయ్య సిబ్బంది కలిసి దాడి చేశారు. ఈ దాడిలో 10మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.55,800 నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

రాష్ట్ర ముఠా కార్మిక సంఘం పిలుపు

హమాలీ, ముఠా, జట్టు, కళాసి వర్కర్స్ యూనియన్
AITUC అనుబంధం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

సెప్టెంబర్ నెల ఒకటి నుండి మూడో తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు 12వ తేదీ సోమవారం ఒంగోలు నగరంలో మల్లయ్య లింగం భవనం నందు ఆంధ్రప్రదేశ్ ముఠా జట్టు కళాశి హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బ్యారరస్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వెంకటసుబ్బయ్య హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో ముఠా రంగంలో పని చేయ కార్మికులకు ఎలాంటి చట్టాలు లేవని ఎన్నికలకు ముందు ముఠా కార్మికులకు కేరళ తరహా హెడ్ లోడ్ యాక్ట్ తెచ్చి సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని అనేక ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహించి రాజకీయ నాయకులకు అందరికీ తెలియడం జరిగింది ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫుటా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు ఆ సమస్యపై ఊసే ఎత్తడం లేదు హమాలీ కార్మికులకు ఇలాంటి ప్రమాద బీమా సౌకర్యం లేదు కేవలం పూట సాంప్రదాయాల విందా ఆధారపడి మాత్రమే కొన్ని చోట్ల కూలీల అగ్రిమెంటు సాధించుకుంటున్నారు కావున ఈ ముఠా రంగంలో పనిచేయు కార్మికులకు అందరికీ కొత్త సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి బాగోగులు విచారించి న్యాయం చేయాలని కోరారు. సెప్టెంబర్ 1, 2,3 తేదీలలో జరుగు జాతీయ సమావేశాలకు ముఠా కార్మిక సంఘం నుండి ఆర్థిక సహాయం అందించాలని, అదేవిధంగా మూడో తేదీ జరిగే ప్రదర్శనకు వేలాదిమంది ముటా కార్మికులు హాజరుకావాలని ఆయన తెలిపారు ముఖ్యంగా రాష్ట్ర సంఘం రాబోవు రోజుల్లో హెడ్లోడ్ కొరకు ముఠా సంక్షేమ బోర్డు కొరకు పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి రవి ఆర్ అంజిబాబు ఎం కృష్ణ మహేషు వియ్యపు నాగేశ్వరరావు సుమన్ నాయుడు సిహెచ్ వెంకటేశ్వర్లు చౌదరి, కొత్తకోట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

వీఎస్‌యూలో యాంటీ ర్యాగింగ్ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఈ నెల 12వ తేదీన యాంటీ ర్యాగింగ్ దినోత్సవం యూజీసీ సూచనలు మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై, ర్యాగింగ్ చట్ట వ్యతిరేక చర్యగా ఉన్నందున విద్యార్థులు దాని నుండి దూరంగా ఉండాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ నియంత్రణకు యాంటీ ర్యాగింగ్ కమిటీ, యాంటీ ర్యాగింగ్స్ స్క్వాడ్ నిరంతరం పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో సఖ్యతతో మెలగాలి. వారితో సానుకూల భావన కలిగి ఉండాలి మరియు వారి అభివృద్ధికి సహకరించాలి. ర్యాగింగ్ నివారణలో పాల్గొనడం ప్రతి విద్యార్థి మరియు సిబ్బందికి ఒక బాధ్యత. శాంతి, భద్రత మరియు సామరస్య వాతావరణం ఏర్పాటుకు అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. విద్యార్థులు విశ్వవిద్యాలయంలో సీటు పొందడం ఒక పెద్ద అదృష్టంగా భావించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఉపకులపతి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ ర్యాగింగ్‌కు గురికావడం గమనిస్తే లేదా స్వయంగా భాధితుడైతే, వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా విద్యాసంస్థ యాజమాన్యానికి సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత ర్యాగింగ్ కు పాల్పడమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యక్రమంలో నషా ముక్త్ భారత్, డ్రగ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ లొ భాగంగా జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.వెంకట సుబ్బారెడ్డి విద్యార్థులచే సమాజం, కుటుంబం, స్నేహితులు మాదక ద్రవ్యాల వైపు వెళ్లకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ, కోఆర్డినేటర్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ హనుమారెడ్డి, డిప్యూటీ వార్డెన్స్ డాక్టర్ మణికంఠ, డాక్టర్ త్రివేణి, డాక్టర్ శ్రీ కన్యరావు, చీఫ్ వార్డెన్ ఆచార్య సుజా ఎస్. నాయక్, వివిధ విభాగాల హెచ్వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 12)

మార్కాపురం ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమస్యల గురించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ ఖాసిం జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశా కార్యకర్తలకు ఇవ్వాలని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏఎన్ఎంల నుంచి వేధింపులు ఆపాలని, ఆశా కార్యకర్తలకు నోట్స్ లు రికార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం పద్మావతి, ఎస్ నరసమ్మ, జే అరుణకుమారి, ప్రమీల పాల్గొన్నారు.

ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యా వ్యవస్థ గాడి తప్పింది

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

మెగా డిఎస్సీ పై తొలి సంతకం చేసిన నేపథ్యంలో

ఇక పై ఉపాధ్యాయుల కొరత ఉండదు

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
స్వాగతం!!

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెంలో ఉన్న డీఎల్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కళాశాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే గారికి విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె కళాశాల వ్యవస్థాపకులు దొడ్ల లక్ష్మి నరసారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కళాశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులకు ఇంటర్మీడియెట్ వారధి లాంటిదన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలు అమలు చేసే కార్యకమంలో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి చొరవతో ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేపట్టామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి సారథ్యంలో విద్యా రంగానికి పూర్వ వైభవం వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సిపై తొలి సంతకం చేసి, నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఇకపై ఉపాధ్యాయుల కొరత ఉండదన్నారు. విద్యా బోధనతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలని అధ్యాపకులకు సూచించారు. ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడే విధంగా ప్రభుత్వ కళాశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు క్రమ శిక్షణ చాలా అవసరమని, ఇంటర్మీడియట్లో తప్పటడుగులు పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులంతా కృషి, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. డిఎల్ఎన్ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాఘవయ్య గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎం.ఇ.ఓ శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు ఏటూరి శివరామకృష్ణారెడ్డి, బుచ్చి మండల టిడిపి రూరల్ మరియు అర్బన్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, ఎం వి శేషయ్య, టిడిపి నాయకులు పుట్టా సుబ్రమణ్యం నాయుడు, సుబ్బానాయుడు, కావలి వెంకటేశ్వర నాయుడు, మైనారిటీ నాయకులు బచ్చాబాయి, జనసేన నాయకులు మురళి, రాజేష్, కళ్యాణ్, బిజెపి నాయకులు మాధవ్, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలోపు ప్రజా సమస్యలను పరిష్కరించండి

కమిషనర్ సూర్య తేజ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సూర్య తేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగులో ఉన్న ఫిర్యాదుల స్థితిగతులపై విభాగాల వారీగా అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ విభాగం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలను పరిష్కారించాలని కమిషనర్ సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 6, టౌన్ ప్లానింగ్ - 6, పబ్లిక్ హెల్త్ - 1, హౌసింగ్ - 8, మొత్తం - 21 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చిన తెలుగుదేశం నాయకులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 12)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులను తెలుగుదేశం నాయకులు సోమవారం ప్రారంభించారు. స్థానిక సమస్యల పై చక చక పనులు చేసుకుంటూ పోతున్న తెలుగుదేశం నాయకుల తీరు పై స్థానికులు అభినందిస్తున్నారు. పొదిలి పిఎన్ఆర్ కాలనీ మూడవ లైనులో కొన్ని సంవత్సరాలుగా సాగర్ నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పందించారు. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించి సాగర్ నీటిని తెలుగుదేశం నాయకులు అందిస్తున్నారు. పీఎన్ఆర్ కాలనీలో సమస్యలు తెలుసుకుని తొందరగా పరిష్కరిస్తామని స్థానికులకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మౌలాలి, బొద్దు సుబ్బయ్య, సురేష్, రమేష్, ముల్లా గౌస్ మహ్మద్, శివరాత్రి శ్రీను, కోణంకి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, స్కంద లేఔట్‌లో సుమారు రూ.53 లక్షల రూపాయల నిధులతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ చాట్ల నరసింహ రావులు పాల్గొని సి.సి. రోడ్డు, సీసీ డ్రైన్,కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. 41వ డివిజన్ నగర కార్పొరేషన్‌కు శివారు ప్రాంతం. రూరల్ గ్రామాలకు 41వ డివిజన్ ముఖద్వారం. 41వ డివిజన్లో పేద మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా నివసించే ప్రాంతం. ఈ ప్రాంత అభివృద్ధికి నా శక్తికి మించి కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ అభ్యర్థన మేరకు వచ్చే మూడు నెలల్లో 41వ డివిజన్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులను మంజూరు చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాలూరు నాగేశ్వర రావు, మజ్జారి రామ కృష్ణ, రామయ్య, లక్ష్మయ్య, ఉచ్చురు సురేష్, వీరాచారి, సుతారం సురేష్, వెలిశెట్టి కమలాకర్, కామిశెట్టి శివ, నయంతుల్లా,చాట్ల రామారావు, సతీష్, బాలాజీ, ఈశ్వర్, ఆదోని వెంకటేశ్వర్లు, మొగల్ గౌసియా, జయచంద్ర, తంజావూరు వేణు, బాణాల వెంకటేశ్వర్లు, కందుకూరు వెంకటేశ్వర్లు, ప్రసాద్, కప్పులూరు కృష్ణ, మస్తానయ్య, గఫ్ఫార్, మందా పెద్ద బాబు, రాపూరు విజయలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్, ఆర్టీవోపై చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జర్నలిస్టు ఎన్ నాగార్జున

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 12)

వ్యవస్థీకృత నేరస్తుడు ఆమంచి కృష్ణమోహన్, అతని రక్తసంబందీకులు, ప్రధాన అనుచరుల నుంచి నాకు ప్రాణహాని నుంచి రక్షణ కల్పించమని దాఖలు చేసిన ఫిర్యాదులను ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేసి వరుస భౌతిక దాడులు, హత్యా ప్రయత్నలకు సహకరించిన తహశీల్దార్, ఆర్.డి.ఓ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవల్సిందిగానూ, సంబంధిత అధికారుల నుంచి నష్టపరిహారం ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జేవి మురళి కలిసి జర్నలిస్ట్ నాగార్జున ఫిర్యాదు చేశారు. గత 15 సంవత్సరాలుగా వ్యవస్థీకృత నేరస్తుడు ఆమంచి కృష్ణమోహన్ అధికార పార్టీల పంచన చేరుతూ చీరాల నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, భూకబ్జాలు, బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు, హత్యాప్రయత్నాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ చేస్తున్న అనేక నేరాలు,అవినీతిని ఒక జర్నలిస్టుగా బహిర్గతం చేశానని నా పై కక్షగట్టి, నన్ను పలుమార్లు హత్య చేయడానికి ప్రయత్నించిన విషయమై చేసిన ఫిర్యాదులను బుట్టదాఖలు చేశారని నాగార్జున ఫిర్యాదుల పేర్కొన్నారు. నాకు ప్రాణహాని ఉందని తెలిపినప్పటికీ వ్యవస్థీకృత నేరస్తుడు ఆమంచి కృష్ణమోహన్ ప్రలోభాలకు లొంగి, భారత రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కుకు భంగం కలిగించారనీ, పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, సదరు నేరస్తులతో ప్రభుత్వ యంత్రాంగం కుమ్మక్కు అయిన కారణంగా పలుమార్లు వారి చేతిలో దాడులకు గురై ప్రాణాపాయ స్థితి నుండి బయట పడిన పడినప్పటికీ, ఆరోగ్యపరంగా- ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాననీ నాగార్జున ఆరోపించారు. ఇప్పటి వరకు జరిగిన పలు దాడుల్లో కనీసం ప్రధాన నేరస్తులపై కేసు నమోదు చేయడానికి కూడా ప్రభుత్వ యంత్రాంగం కనీసం ప్రయత్నం చేయకపోగా సదరు కేసులను నీరుకార్చారన్నారు. ఆమంచి కృష్ణమోహన్, అతని రక్తసంబందీకులు, ప్రధాన అనుచరుల నుండి రక్షణ కల్పించమని దాఖలు చేసిన ఫిర్యాదులను ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేసి, నాపై జరిగిన వరుస భౌతిక దాడులు, హత్యాప్రయత్నలకు సహకరించిన తహశీల్దార్, ఆర్.డి.ఓ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవలనీ, ఫిర్యాదులపై ఉద్దేశ్య పూర్వకంగా, నిర్లక్ష్యంగా, కుట్రపూరితంగా వ్యవహరించి అధికార విధులను దుర్వినియోగం చేసిన తహసీల్దార్, ఆర్డీవోలపై చట్టపరమైన చర్యలతోపాటు, వ్యక్తిగతంగా నష్టపరిహారం ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను జర్నలిస్టు నాగార్జున కోరారు.

ఉచితంగా పాఠ్య, నోటుపుస్తకాలు, బ్యాగులు అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)

ఉలవపాడులోని జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు చేతుల మీదుగా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బ్యాగుల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా 140 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. అదేవిధంగా హేచరీస్ యజమానుల ఆధ్వర్యంలో, కాలేజీ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించి హేచరీస్ యజమానులను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సగం విద్యాసంవత్సరం పూర్తయ్యాక విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చేవారని, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పుస్తకాలు అందించడం సంతోషమన్నారు. తల్లిదండ్రులు ఎంతగా కష్టపడుతున్నారో ప్రతి విద్యార్థి తెలుసుకొని, వారి ఆశయాలు కలలు ఫలించేలా చదివి, మంచి భవిష్యత్తు సంపాదించుకోవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని కాలేజీలు, హైస్కూళ్లలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రతిఏటా ప్రోత్సాహక బహుమతులు సొంతగా అందజేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. కాలేజీ ఆవరణలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పాములు, తేళ్లు చేరుతున్నాయని ఉపాధ్యాయులు తెలపడంతో, వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యేను కాలేజీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ గోపీచంద్ ప్రకాష్, ఎంఈఓ రమణయ్య, ఉన్నత పాఠశాల హెచ్ఎం శివనాగేశ్వరరావు, సంధ్యా హేచరీస్ నిర్వాహకులు సుబ్బాజీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 12)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన (ఆర్జిఎస్ఏ),పంచాయతీ రాజ్ కార్యాచరణ ప్రణాళిక -2024-25, మూడు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం నుండి బుధవారం వరకు వరదయ్యపాలెం మండల ప్రజా పరిషత్,సమావేశ మందిరంలో ఎంపీడీఓ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభమయింది. నిర్డ్ ట్రైనింగ్ అబ్సర్వర్ ఏ ప్రసాద్,మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ విధులు,భాధ్యతలు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 సెక్షన్ 45,46, కామన్ అడ్మినిస్ట్రేషన్ ప్రొసీజర్ సెక్షన్ 40,44,జి ఓ ఎం ఎస్ నెంబర్ 227,30 లోని రూల్ నెంబర్ 40,41,42, జి ఓ ఎం ఎస్ నెంబర్ 70,410 తదితర విషయాలపై పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ, పొడి చెత్త వేరు చేయుట,వర్మీ కంపోస్ట్ తయారీ మరియు మార్కెటింగ్ చేయుట, ఎస్ హెచ్ జి సభ్యుల భాగస్వామ్యం, ప్రజల భాగస్వామ్యం,గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక -థిమోటికల్ జిపిడిపి, తయారీ విధానం,గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ ఆర్థిక వనరుల లభ్యత,ఈ గ్రామ స్వరాజ్,పోర్టల్ నందు గల యాక్టివిటీలు,2024-25జిపిడిపి ప్రణాళిక విశ్లేషణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి చిరంజీవి,ఎన్ భాస్కర్, సి శివ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, పలువురు సర్పంచ్ లు పాల్గొన్నారు.

హలో మాదిగ చలో హైదరాబాద్ మాదిగల విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

కనిగిరి ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ జెపి రాజు మాదిగ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 12)

మాదిగ బిడ్డలకు బంగారు భవిషత్ కు బాటలు వేసిన మంద కృష్ణమాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి డిల్లీ నుండి హైదారాబాద్ కి సోమవారం వచ్చిన మంద కృష్ణమాదిగకి ఘన స్వాగతం పలకడానికి వెలిగండ్ల మండలంలోని ఇమ్మడి చెరువులో ఇంటింటికి తిరిగి తలా చందాలు వేసుకుని వెహికల్స్ పెట్టుకుని రావడం చాలా గొప్ప విషయమన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి కో ఇన్చార్జ్ జేపి రాజు మాదిగ ప్రచారం చేసి వారు మాట్లాడుతూ మండలంలోని ఇమ్మడి చెరువు, పలు గ్రామాల నుండి వందలాదిగా పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జుటికే జార్జి మాదిగ, పల్లె పోగు యోహాను మాదిగ, జుటికే ఏలియ మాదిగ, మన్నేపల్లి మనోహర్ మాదిగ, జుటికే మరియన్ మాదిగ, ఎస్ పోగు ప్రసాద్ మాదిగ, జుటిక డేవిడ్ మాదిగ, పల్లెపోగు సామ్సన్ మాదిగ, సుధా మాదిగ, పల్లెపోగు దావీదు మాదిగ, గ్రామస్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనలో భాగంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలసిన ఎన్ఏఆర్ఏ నాయకులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 12)

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక జర్నలిస్టు అసోసియేషన్ అని అతి తక్కువ కాలంలో భారత దేశంలోనే ఎక్కువ సభ్యులను కలిగిన అసోసియేషన్‌గా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ గుర్తింపు పొందింది. జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్నో రకాల పోరాటాలు చేసినా కూడా జర్నలిస్టుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతో జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది.. జర్నలిస్టుల సంక్షేమానికి "జర్నలిస్టుల కార్పొరేషన్" ను ఏర్పాటు చేస్తేనే ఫలితం ఉంటుందన్న ఉద్దేశంతో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను, ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసి జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు నిరంతరం పోరాటానికి సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నేషనల్ ప్రెసిడెంట్ సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఎ.ఆర్.ఎ) నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలసి జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై మీరు చేసే అవిశ్రాంత పోరాటానికి తెలుగుదేశం పార్టీ తరుపున నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎన్.ఎ.ఆర్.ఎ నాయకులకు తెలిపారు. పత్రికా స్వేచ్ఛ ప్రతి సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. ఆ దేశంలో కానీ, సమాజంలో కానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టివేయ డమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల కు సంక్షేమం రక్షణ కల్పించి జర్నలిస్టులకు పూర్తి న్యాయం చేస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలియజేశారు.

జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించి, కార్పొరేషన్ సాధించడానికి తమకు పూర్తి మద్దతు ఇస్తానని తెలియచేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎన్ఎఆర్ఎ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు సలవాది రాజేష్, సిరివెళ్ల నాగరాజు, రంజిత్ కుమార్, జయరాజు, శేషు, మన్మధరావు, భాను, సాయి ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51,
NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939,
RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com